# వాలంటరీ రిటైర్‌మెంట్ పథకం అమలును వ్యతిరేకించండి!

నష్టాలలో నడిచే ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి లాభాల బాటలో పెట్టడానికి తగిన సూచనలు చేసే నిమిత్తం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డిపిఇ) ఆధ్వర్యంలోని బోర్డ్ ఫర్ పబ్లిక్ సెక్టర్ ఎంటర్‌ప్రైజెస్ (బిఆర్‌పిఎస్‌ఇ)తో 21.12.2010న బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు మీటింగ్ జరిగింది. ఆ సమావేశంలో బిఆర్‌పిఎస్‌ఇ కొన్ని సూచనలు బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటుకు చేసింది. అందులో ప్రధానమైనది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (వి.ఆర్.ఎస్.) అమలు చేయడం.

ఈ సూచన పై వివిధ యూనియన్లు మరియు అసోసియేషన్లతో బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు ఇటీవల చర్చలు జరిపింది. జెఎసిలోని అన్ని యూనియన్లు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో వి.ఆర్.ఎస్. ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఎన్ఎఫ్‌టిఇ వాలంటరీ రీ ప్లేస్‌మెంటు స్కీము (విఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగి కుటుంబంలోనే మరో వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం) అమలును కోరింది. ఇది దేశంలోని ఏ ప్రభుత్వరంగ సంస్థలో అమలులో లేదు. (రైల్వేలో మాత్రం ప్రమాదకరమైన పనులు చేసే కొద్దిమంది గ్రూప్-డి ఉద్యోగులకు ఇది అమలులో వుంది.) ఎఫ్ఎన్‌టిఓ యూనియన్ విఆర్ఎస్‌ను సమర్థిస్తూ మేనేజ్‌మెంటు ప్రతిపాదనల్ని అమలుచేయమని కోరింది.

ఈ పరిస్థితులలో బిఆర్‌పిఎస్‌ఇ చేసిన సూచనలపై బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు తీసుకున్న చర్యల్ని వివరించడానికి 25.5.2011న ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు బిఆర్‌పిఎస్‌ఇకి ఇచ్చిన వివరణ ప్రకారం వాలంటరీ రిటైర్‌మెంటు స్కీమును బిఎస్ఎన్ఎల్‌లో అమలు చేయాలని అనుకుంటున్నట్లు పేర్కొంది.

బిఎస్ఎన్ఎల్ వివరణ ప్రకారం యూనియన్లు / అసోసియేషన్లు విఆర్ఎస్ అమలును వ్యతిరేకిస్తున్నా కొంత ఆకర్షణీయమైన పథకాన్ని తయారుచేసి సంస్థకూ, ఉద్యోగికి ఉభయతారకంగా ఉపయోగకరంగా వుండే ప్రతిపాదనల్ని తయారుచేస్తామనీ ఇందుకోసం డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఉత్తర్వులను అనుసరించి రెండు రకాలైన విఆర్ఎస్ పథకాలు తయారుచేశామని బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు పేర్కొంది.

## విఆర్ఎస్ పథకం - 1

కొద్దిపాటి లాభాలు లేదా కొద్దిపాటి నష్టాలలో నడిచే సంస్థలకు గతంలో గుజరాత్ ప్రభుత్వం అమలుచేసిన డిపిఇ ఉత్తర్వు నెం. DPEOM No. 2(32)I97-DPE(WC)/GL-XXII, తేది 5.5.2000లోని విఆర్ఎస్ పథకాన్ని అమలుచేయాలని ప్రతిపాదిస్తోంది.

*ఈ పథకంలోని ముఖ్యాంశాలు*

1. పూర్తిచేసిన ప్రతి సంవత్సరం కాలపు సర్వీసుకూ 35 రోజుల వేతనం మరియు పూర్తి చేయాల్సి వున్న ప్రతి సంవత్సరం కాలపు సర్వీసుకూ 25 రోజుల వేతనం (రెండూ కలిపి) చెల్లిస్తారు.
2. ఈ పరిహారం కనీసం రూ. 25,000గానీ లేదా 250 రోజుల వేతనంగానీ (కనీసం) ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.
3. అయితే ఈ పరిహారం మొత్తం ఉద్యోగికి మిగిలిన సర్వీసులో చెల్లించబడే మొత్తం వేతనాన్ని మించి వుండరాదు.
4. వేతనం అంటే ఉద్యోగి యొక్క బేసిక్ పే మరియు డి.ఎ. మాత్రమే.
5. విఆర్ఎస్ పథకం అమలు తేదీ నాటికి ఉద్యోగికి మిగిలి వుండే క్యాజువల్ లీవులు కూడా ఎన్‌క్యాష్ చేసుకోవచ్చు.
6. వేతన సవరణ వల్ల చెల్లించబడే అరియర్సు, ఉద్యోగికి చెల్లించాల్సిన విఆర్ఎస్‌లోని బేసిక్ పేగా పరిగణించబడదు.
7. విఆర్ఎస్ ద్వారా ఖాళీ అయిన ఖాళీలు రద్దవుతాయి అంతే తప్ప తిరిగి భర్తీ చేయబడవు.
8. విఆర్ఎస్ అప్లికేషన్‌ను తిరస్కరించే అధికారం ఆయా బోర్డులకు వుంటుంది.
9. కేంద్ర ప్రభుత్వం డి.ఎ. విధానాన్ని అనుసరించే పే స్కేలు వున్న ప్రభుత్వరంగ సంస్థలలోని ఉద్యోగులకు వారి ప్రస్తుత వేతన స్కేలును అనుసరించి వారి వేతనం 1.1.1986 నాటికి ఎంత వుంటుందో లెక్కగట్టి, ఆ వేతనం+డి.ఎ. పై 50% పెంచి కాంపెన్సేషను లెక్కకడతారు. (DPEOM No. 3(21)/01-DPE(WC)/GL-XII, తేది 26.10.2004)

10. కాంపెన్సేషను చెల్లించడానికి బేసిక్ పే + డి.ఎ. కలిపి 30 రోజులకు ఎంత అన్న విధానంలో చెల్లిస్తారు.

ఉదా: బేసిక్ = 1000 (పూర్తి చేసిన సర్వీసులో)

డి.ఎ. = 500

1500 = రూ. 50 రోజుకు

కాంపెన్సేషను = 35 రోజులు × 50 = రూ. 1750.

పై విధంగానే సర్వీసు పూర్తి చేయవలసిన కాలానికి కూడా లెక్క కడతారు.

**విఆర్ఎస్ పథకం - 2**

అ) 55 సంవత్సరాల వయసు కన్నా ఎక్కువ వున్నవారికి ఈ పథకం వర్తిస్తుంది.

ఆ) ఉద్యోగి పదవీ విరమణ చేస్తే ఏవైతే ఇంక్రిమెంట్లు వస్తాయో ఆయా ఇంక్రిమెంట్లను నోషనల్‌గా కలిపి పదవీ విరమణ బెనిఫిట్స్‌కు పెన్షనుకు చెల్లిస్తారు.

ఇ) 55 సం॥ల నుండి 60 సం॥ల మధ్య కాలంలో ఏవైనా ప్రమోషన్లు / పే అనామలీలు లాంటివి రావల్సి వున్నా అవి పరిగణించ బడవు.

ఈ) అదనంగా కలిపిన నోషనల్ ఇంక్రిమెంట్లు కలిపే లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు కూడా చెల్లిస్తారు.

ఉ) విఆర్ఎస్‌కు అనుమతించబడిన ఉద్యోగికి చెల్లించాల్సిన పెన్షనరీ బెనిఫిట్లు మరియు పెన్షను కోసం మాత్రమే నోషనల్ ఇంక్రిమెంట్లు లెక్క కడతారు. ఈ అదనపు ఇంక్రిమెంట్ల పై ఎలాంటి అదనపు పెన్షను కంట్రిబ్యూషనూ బిఎస్ఎన్ఎల్ చెల్లించనక్కరలేదు.

బిజినెస్ స్టాండర్డు పత్రికలో 22.6.2001న వచ్చిన వార్త ప్రకారం బిఎస్ఎన్ఎల్‌లో 50,000 మందికి విఆర్ఎస్ ఇవ్వడానికి తగిన పథకాలు రూపొందించమని డిఓటి ఆదేశించింది.

50000 మందికి విఆర్ఎస్ ఇవ్వడానికి అవసరమైన 4000-5000 కోట్ల నిధులను సమకూర్చడానికి కూడా డిఓటి ముందుకు వచ్చింది.

బిఎస్ఎన్ఎల్‌లో ప్రస్తుతం 2,85,000 మంది ఉద్యోగులు వున్నారనీ వీరిని తగ్గించాలనీ శ్యాంపెట్రోడా కమిటీ మరియు బిఆర్‌పిఎస్‌ఇ రికమెండ్ చేసిన సిఫార్సుల ఆధారంగా ఈ ప్రక్రియ చేపడుతున్నారు.

రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో బిఎస్ఎన్ఎల్‌లో సాధారణ రిటైర్‌మెంట్లే దాదాపు 50,000 వున్నాయి. అయినా దీనికి అదనంగా విఆర్ఎస్ ఇవ్వాలని డిఓటి / ప్రభుత్వం భావిస్తున్నాయి.

ఇది ఇలా వుండగా విఆర్ఎస్ పథకాన్ని రూపొందించడంలో ఇంకా ఆలోచిస్తున్నామనీ, ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదనీ బిఎస్ఎన్ఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఆర్.కె. ఉపాధ్యాయ్ పేర్కొన్నారు.

21.6.2011న జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో విఆర్ఎస్ పథకం అమలును వ్యతిరేకించాలని అన్ని యూనియన్లు/అసోసియేషన్లు తీర్మానించాయి.

50,000 మంది ఉద్యోగులనో / లేదా లక్షమంది ఉద్యోగులనో తగ్గించాలన్న లక్ష్యం నిర్దేశించుకున్నప్పుడు, అంతమంది ఉద్యోగులు విఆర్ఎస్ పథకానికి ముందుకు రాకపోతే మిగతా ఉద్యోగులపై కంపల్సరీ రిటైర్‌మెంటును అమలు చేయరన్న గ్యారంటీ ఏమిటి?

డిపిఇ ఉత్తర్వు తేదీ 5.5.2000లో విఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగి పోస్టు రద్దవుతుందని స్పష్టంగా పేర్కొనబడింది. కాగా పోస్టు రద్దయిపోయినపుడు ఎన్ఎఫ్‌టిఇ ప్రతిపాదించిన విధంగా ఆ స్థానంలో కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వడం సాధ్యమవుతుందా? ఇది ఉద్యోగులను మోసం చేయడం కాదా?

వాలంటరీ రిటైర్‌మెంట్ పథకం తదుపరి కాలంలో కంపల్సరీ రిటైర్‌మెంటు పథకంగా మారే ప్రమాదం వుంది. కనుకనే విఆర్ఎస్ పథకం అమలును వ్యతిరేకించండి.

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**
**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**